

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 18 మే 2025 3 పేజీలు



### పశువుల అక్రమ రవాణా నిరోధానికి
# పకడ్బందీ చర్యలు

- సమన్వయంతో పని చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి
- బక్రీద్ సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవులు, ఒంటెలను (మిగతా 2లో)





### ఇందూర్‌లో తిరంగా ర్యాలీని
# విజయవంతం చేయండి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారత సైనికుల ఘన విజయం "ఆపరేషన్ సిందూర్"కు అద్దంపట్టేలా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "తిరంగా ర్యాలీ" కోసం ఇక్కడ ఇందూర్ నగరంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ కన్వీనర్ జి.వి. కృపాకర్ రెడ్డి అధ్యక్షతన సుభాష్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాహల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయులపై చేసిన దారుణ హత్యలను దేశం మరచిపోదని పేర్కొన్నారు. ఆ ఘటనకు బదులుగా మోదీ ఆదేశాలతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో, కేవలం ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం గర్వకారణమన్నారు. కాందహార్ హైజాకింగ్, పుల్వామా దాడుల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల హతమర్చడం ప్రత్యేకమన్నారు. పాకిస్థాన్ సామాన్యులపై కాకుండా టార్గెట్ చేసిన విధానం భారత సైనిక నీతికి నిదర్శనమన్నారు. ఆకాశ్ తీర్, బ్రహ్మోస్, సుదర్శన్ S-400 వంటి ఆధునిక రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్ డ్రోన్లను గాలిలోనే తరిమికొట్టిన తీరు ప్రపంచాన్ని (మిగతా 2లో)

### భూభారతి చట్టంలో వచ్చిన
# దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య,లింగంపేట్**

భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తుల ఉత్తర్వులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. శనివారం లింగంపేట్ తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపేట్ మండలం భూభారతి పైలట్ ప్రాజెక్టులో భాగం గా క్షేత్రస్థాయిలో టీంలు స్వీకరించిన దరఖాస్తుల విచారణ పాజిటివ్, నెగిటివ్ ఉత్తర్వులను త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్,సబ్ కలెక్టర్ కిరణ్మయి,కామారెడ్డి ఆర్డిఓ, భూభారతి ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్,నయాబ్ తహసిల్దార్ రాందాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





### 3 కోట్లతో బీటీ రోడ్డు
# నిర్మాణ పనులు

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు
- బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం

**సూర్య, నిజాంసాగర్**

మద్నూర్ మండలంలోని యస్.ఎన్.ఎ రోడ్ కందర్ పల్లి నుండి రాచూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రాచూరు గ్రామస్తుల ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో అభివృద్ధి పనులకు (మిగతా 2లో)

### వదిలివేయబడిన వాహనాలను గుర్తించి
# 6 నెలల్లోగా తీసుకుపోవాలి

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాలలో వదిలివేయబడ్డ లేదా పట్టుబడిన వాహనాలను చట్టపరమైన ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుంది. ప్రస్తుతం 217 వాహనాలు (211 టూవీలర్లు, 3 త్రీ వీలర్లు, 3 ఫోర్వీలర్లు) కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో భద్రపరచబడ్డాయి. వాహన యజమానులు తమ వాహనాన్ని గుర్తించి, సరైన ధ్రువపత్రాలతో పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి శ్రీ ఏ. నవీన్ కుమార్ (8712525970 / 8712686111) ను సంప్రదించి, ధ్రువపత్రాలను చూపించి వాహనాన్ని తీసుకువెళ్లగలరు. యజమానులు వాహనాన్ని తిరిగి పొందేందుకు 6 నెల గడువు కలదు. గడువు పూర్తి అయిన తర్వాత, వాహనాలు Abandoned /Unclaimed Unknown property గా పరిగణించబడి వేలం వేయడం జరుగుతుంది .వాహనాల పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పొందుపరచబడ్డాయి: Twitter: https://twitter.com/sp_kamareddy, Facebook: https://www.facebook.com/sp.kamareddy1/ ఈ అవకాశాన్ని వాహన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సూచించారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

(మొదటి పేజి తరువాయి)

వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాలూర, పోతంగల్, ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, సాటాపూర్, యంచ, ఇందల్వాయి, ఉమ్మెడ, జన్నెపల్లి, మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశు వులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటదివెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏ.సీ.పీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్**

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇండ్లు లేని పేదలకు వరం లాంటిదని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.ఆయన శనివారం లింగంపేట్ మండలంలోని బాణాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి మంజూరు పాత్రలు అందజేసి భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు మంజూరైన ఇండ్లను ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలన్నారు.వీరి వెంట ఎంపీఓ మలహరి, పంచాయతీ కార్యదర్శి రాజు,ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఉన్నారు.



## చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు త్వరగా వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ్ రెడ్డి, జగన్,రాము రాథోడ్, సత్య గౌడ్, ఖలీం, లంబాడి రవి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ని కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు

**సూర్య- నవీపేట్:**



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను హైదరాబాద్ తన నివాసంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ద్యాగ సరిన్, మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా నవీపేట్ మండల కేంద్రంలో గల రైల్వే లెవెల్ క్రాసింగ్ వల్ల మండల ప్రజలు పడుతున్న బాధను ఆయన దృష్టికి తీసుకెళ్లి ఆర్ఓబి ఏర్పాటు చేయాలని కోరినారు. సానుకూలంగా స్పందించిన ఎంపి అరవింద్ వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని. త్వరలోనే ఆర్ఓబి బ్రిడ్జి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ తెలిపారు.

## బైకును ఢీకొన్న అడవి పంది వ్యక్తి మృతి

**సూర్య- నవీపేట్**



బైకుపై వెళుతున్న వ్యక్తిని అడవి పంది ఢీకొనగా తీవ్ర గాయాల పాలై మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేస్తుందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన సుంకరి పోచయ్య (46) శుక్రవారం సాయంత్రం బైక్ పై నవీపేట్ కు వచ్చి కూరగాయలతో పాటు నిత్యవసర సరుకులను తీసుకొని తిరిగి పోచారం వెళుతుండగా జగ్గారావు ఫారం వద్ద అడవి పంది ఢీకొని తీవ్ర గాయాలతో పడి ఉండడాన్ని చూసిన వారు 108 అంబులెన్సులు జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా ఈరోజు ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడని భార్య సుంకరి వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.



## ఇందిరమ్మ ఇంటిపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు మాక్లూర్ ఎంపీడీవో లక్ష్మారెడ్డి అవగాహన కల్పించారు.మండలంలోని చిక్లీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో శనివారం నాడు ఆయన సమావేశమయ్యారు.లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవీన్,కరోబారి సాయిలు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన పోలీసులు.

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ శనివారం పట్టణంలోని కల్కి చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టారు. బాన్సువాడ పోలీసులు గమనించి ఆమెను కాపాడారు. మహిళ తన పసి పాపతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి రావడంతో పోలీసులు కాపాడి మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆత్మహత్య యత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఏఎస్ఐ విజయ, కానిస్టేబుళ్లు ప్రవీణ్, సౌజన్య, నవీన్, అంజయ్య,శ్రీనివాసులు ఆమెను రక్షించారు.



## ఇందూర్‌లో తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి

(మొదటి పేజి తరువాయి)

ఆశ్చర్యపరిచిందన్నారు.ఇది ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగానికి లభించిన ప్రోత్సాహానికి చక్కని ఉదాహరణ అన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా స్వదేశీయంగా యుద్ధ పరికరాల తయారీ అభివృద్ధి చెందుతోందన్నారు.ఈ విజయానికి గుర్తుగా, జాతీయ గౌరవానికి సంకేతంగా, 'మనమూ దేశం కోసం' నినాదంతో ఇందూర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీని మే 19, సాయంత్రం 4:00 గంటలకు రాజరాజేంద్ర చౌరస్తా (%==% చౌరస్తా) నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని ప్రజలందరూ సంఘీభావంతో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓంప్రకాశ్ దైమా, డా. వెంకటరమణ, యాదగిరి, నరసింహ, గజం ఎల్లప్ప, బుస్సాపూర్ శంకర్, పంచారెడ్డి ఎర్రన్న పాల్గొన్నారు

## 3 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు

(మొదటి పేజి తరువాయి)

శ్రీకారం చుట్టిందన్నారు. జుక్కల్ నియోజకవర్గం లోని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న ట్రాలీ ఆటో

**సూర్య- నవీపేట్:**



మండల కేంద్రంలో గల విద్యుత్ ఉపకేంద్రం వద్ద శనివారం నాగేపూర్ వైపు నుండి వస్తున్న ట్రాలీ ఆటో అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలు కాగా 108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## కోతి దేవుడి ఆలయంలో మొక్కులు ..పంటలు బాగా పండాలని వేడుకోలు.

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య.**



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, కోటార్మోర్ ఏరియాకు చెందిన గురుడు కాపు కులస్తులు శనివారం నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చాందా మండలం ధర్మారం గ్రామంలో గల కోతి దేవుడి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. గత కొంతకాలం నుండి ప్రతి సంవత్సరం పంటల సాగుకు ముందుగా రైతులందరూ కలిసి కోతి దేవుడి ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మొక్కల అనంతరం పంటల సాగును ప్రారంభిస్తామని రైతులు తెలిపారు. రైతులంతా సాగు చేసే పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోతి దేవుడికి మొక్కుకున్నట్లు వారు చెప్పారు. అనంతరం గురుడి కాపు కులస్తులందరూ వంటలు చేసుకొని వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి సహవాస భోజనం చేశారు. కోతి దేవుడి ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్న వారిలో అల్లూరి పెద్ద భూమన్న, యమునా, చిన్నవ్వ దంపతులు, యార్ల గంగారెడ్డి, ఇట్టేడి మోహన్ రెడ్డి, పద్మ, మహిపాల్, లావణ్య, సాయి రెడ్డి, కావ్య, సుమన్, మమత రెడ్డి, గోపిడి సుజిత్ రెడ్డి, వసంత రెడ్డి తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులు పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



దివ్యాంగులు మండల కేంద్రంలోని పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డి ఆర్ డి ఎ పిడి సురేందర్ సూచించారు. శనివారం దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఉన్న ఫిజియోథెరపీ కేంద్రాన్ని పరిశీలించారు. ఫిజియోథెరపీ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమయానికి పునరావాస కేంద్రాన్ని తెరవాలని, ఎక్కువమంది దివ్యాంగులు పునరావాస కేంద్రానికి వచ్చే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి డీపీఎం రమేష్ బాబు, ఏపిఎం శ్రీనివాస్, సిసి హరిలాల్, పునరావాస కేంద్ర సిబ్బంది ఉన్నారు.

# కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

## - జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం నిజాంసాగర్ ప్రాజెక్ట్ గుల్లస్తు వద్ద పార్టీ కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఎవరైనా కార్యకర్తలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు



అండగా ఉంటాను అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలన్నారు. గ్రామాల్లో అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ లతోపాటు మండలంలోని గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో పీసీసీ చీఫ్ ప్రత్యేక పూజలు.

**సూర్య- మోపాల్**



నిజామాబాద్ నగరంలోని పలు ఆలయాల్లో పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం వారి పెళ్లి రోజు సందర్భంగా పోచమ్మ గుడి, గోల్ హనుమాన్, ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వారితో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి, ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు చెల్లిస్తుందని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు చిట్టడి సుధాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకుడు జీడి భూపాల్, నాగరాజు, గంగారెడ్డి పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి ఎస్ ఆర్ ఫౌండేషన్ చేయూత

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని గ్రామానికి చెందిన మెజీషియన్ సంతోష్ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డికి వివరించడంతో తక్షణ సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు. కాగా సుభాష్ రెడ్డి పంపిన డబ్బులను మృతుడి కుటుంబానికి మెజీషియన్ సంతోష్ అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అశోక్,శ్రీనివాస్,కిషన్, నారాయణ తదితరులు ఉన్నారు



## CBSE 10వ తరగతి ఫలితాల్లో ప్రెసిడెన్సీ విద్యార్థుల అద్భుత ఫలితాలు

**సూర్య ఇందూర్**



CBSE 10వ తరగతి ఫలితాల్లో ప్రెసిడెన్సీ స్కూల్ విద్యార్థులు జిల్లాలోనే శ్రేష్ఠ ఫలితాలు సాధించి మరోసారి తమ ప్రతిభను నిరూపించారు. 500 కి 490 మార్కులు సాధించి ఉత్తర తెలంగాణ లోనే టాప్ స్కోరర్ గా తుమ్మల సాయి చరణ్ రెడ్డి నిలిచాడు.మొత్తం 24 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించి స్కూల్ ప్రతిష్టను మరింత పెంచారు.ఈ గణనీయ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల ఛైర్‌పర్సన్ నల్ల శమంత రెడ్డి , ప్రిన్సిపాల్ పవన్ కుమార్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ సక్సెస్ మీట్ ఈరోజు ప్రెసిడెన్సీ హై స్కూల్ మోపాల్ లో విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో జరిగింది. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం మరియు విద్యార్థుల పట్టుదల కారణమని వారు పేర్కొన్నారు.

## పేదలవరం ఇందిరమ్మ ఇల్లు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో తలమడ్ల ఆరేపల్లి గ్రామపంచాయతీ ల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదోల్ల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ప్రియతమ నాయకుడు షబ్బీర్ అలీ గారి ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం ,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి జిల్లా ఎన్నారై చైర్మన్ సుధాకర్ రెడ్డి, ముకద్దం నర్సింలు, దిలీప్,అంకం రాజుపాటిల్, శివకుమార్, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్ ,శ్యామ్ గౌడ్, జలంధర్ పీర్యానాయక్, సిద్ధ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి అశ్వక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశానుసారం గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో పోతాయిపల్లి కార్యదర్శి సంగీత రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అజయ్ గౌడ్,మండల కోఆర్డినేషన్ సభ్యుడు నాగరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సాజిద్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, సాయిబాబా,ఆర్కారి ఆగమయ్య,మాసుల శివకుమార్, యాదగిరి,చంద్రయ్య, కుమార్, రాజమౌళి,కీసరి అజయ్,సాయిలు,దుర్గపతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

**సూర్య- బాన్సువాడ.**

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం సంగం గ్రామ శివారులో జూదం ఆడుతున్న పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంగం గ్రామంలో బహిరంగ ప్రదేశంలో శనివారం పలువురు జూదమాడు తున్నట్లు పోలీసులకు సమాచారం రాగా వారు మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. జూదరుల వద్ద నుంచి పేక ముక్కలు, ఎనిమిది బైకులు, 4500 నగదు స్వాధీనం చేస్తు న్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. జూదర్ల అడ్డాపై దాడి చేసిన వారి లో కానిస్టేబుళ్లు రమేష్, శ్రీధర్, గౌరీ లు ఉన్నారని ఆయన తెలిపారు.

## కార్మిక సంఘాల సమ్మె తాత్కాలిక వాయిదా

**సూర్య- నవీపేట్:0**



ఈనెల 20న జరగబోయే దేశవ్యాప్త కేంద్ర కార్మిక సంఘాల సమ్మెను కార్మిక సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేశాయి. జూలై 9న సమ్మె తేదీని నిర్ణయించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు అసంఘటితరంగా కార్మికులు, ఉత్పత్తి రంగాల కార్మికులు ఒకరోజు సమ్మెలో ఉంటే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ పై తీవ్రంగా ఉంటుంది కాబట్టి ప్రస్తుతం మన దాయాది దేశమైన పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నెలకొన్నందున ఇలాంటి సమయంలో సమ్మె నిర్వహించడం వల్ల శత్రు దేశాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది అనే ఉద్దేశంతో కార్మిక వర్గం, అసంఘటిత కార్మికులు, రైతు సంఘాల నిర్ణయం మేరకు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ తెలిపినారు.

## రక్తపోటు నివారణకు జాగ్రత్తలు పాటించాలి: వైద్యాధికారి హేమీమా

**సూర్య- బిక్కనూర్**



రక్త పోటు నివారణకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, మండల వైద్యురాలు హేమీమా చెప్పారు. శనివారం అంతర్జా తీయ హైపర్ టెన్షన్ నివారణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తపోటు కంట్రోల్ లో ఉండాలంటే మద్యపానం, ధూమ పానం లాంటివి చేయకూడదని, ప్రతిరోజు యోగ, వ్యాయామం చేయాలని, ఇంట్లో చేసుకున్న శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని వివరించారు. హైపర్ టెన్షన్ దినోత్సవాన్ని మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, సూపర్ వైజర్ సువర్ణ, రాజమణి, హెల్త్ అధికారి సతీష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వార్డులో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

### - కోయల్ కార్ కన్నయ్య వార్డు ఇంచార్జి కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రతిష్టాత్మిక నిరంతర ప్రక్రియ ఇందిరమ్మ ఇండ్ల పథకం మన రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు అపర భగీరథడు మహమ్మద్ అలీ షబ్బీర్ సహకారం మరియు కృషి వలన కామారెడ్డి నియోజకవర్గం లో వేలాది ఇండ్లు ఆయన మంజూరు. చేయించడం జరిగింది అలాగే 46 వ వార్డు మిత్రులకు. సోదరి సోదరిమనులకు. మరియు పెద్దలకు తెలియజేయునది ఏమనగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ఈరోజు అర్హులైన వారికి ప్రొసీడింగ్ లెటర్స్ ఇవ్వడం జరిగింది, వార్డు సభ్యులకు ముఖ్య విషయం తెలియజేయునది ఏమనగా 1) ఇందిరమ్మ ఇండ్ల నిరంతర ప్రక్రియ అర్హులైన రావడం జరుగుతుంది. 2)60 గజాలలో ఇండ్లు ఖచ్చితంగా వుండాలి 3)ముందుగా ఓపెన్ జాగా వున్నా వారికి కూలిపోయిన, రేకుల ఇండ్లు, వికలాంగులకు, మంజూరు అయినా తర్వాత ప్లాటు కానీ పాత ఇండ్లు కానీ ఓపెన్ ప్లాటు గా చేసుకోగలరు 4) అధికారులే వచ్చి ప్లాటు మార్జింగ్ ఇస్తారు 5) ఇప్పుడు కొందరికి మళ్ళీ అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుంది ఇది నిరంతర ప్రక్రియ గమనించగలరు వార్డు ప్రజల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నగారికి, అలాగే రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు46వ వార్డు ప్రజల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి వార్డ్ కౌన్సిలర్ కన్నయ్య కాంగ్రెస్ కార్యకర్తలు వార్డు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

